జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
20 శుక్రవారం నవంబర్ 2026 పేజీలు 10

కరువు మండలాల ప్రకటన నామమాత్రమేనా?

అమల్లోకి రాని రుణాల మారటోలియం నిబంధనలు

రైతులకు ఫోన్లు చేసి మరీ వడ్డీలు, అసలు వసూలు చేస్తున్న బ్యాంకులు

అప్పు చేసి బ్యాంకు బకాయిలు కడుతున్న జగిత్యాల అన్నదాతలు

జిల్లాలోని మూడు మండలాల రైతుల దయనీయ స్థితి

జగిత్యాల ప్రతినిధి,నవంబరు19(ప్రజాజ్యోతి):



సాగునీరు లేక, కరెంటు కోతలతో పంటలు ఎండిపోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించిన ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. కరువు మండలాలుగా ప్రకటించి

మిగతా 2లో...

కోరుట్ల బస్టాండ్‌లో విషాదం..

విద్యార్థిని మృతితో కన్నీరుమున్నీరైన కుటుంబం!

బస్సు ఎక్కే క్రమంలో ప్రమాదం.. చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా? ఆర్టీసీ అధికారుల విచారణకు స్థానికుల డిమాండ్

కోరుట్ల, నవంబర్ 19 ప్రజాజ్యోతి



కోరుట్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. బస్సు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడిన ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో మృతి చెందింది. ఈ ఘటనతో విద్యార్థిని కుటుంబంలో విషాదఛాయలు అలుముకోగా, స్థానికంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది.

మిగతా 2లో...

కొనుగోలు కేంద్రం ప్రారంభమైనా.... ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు



రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు బావుసాయిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై రోజులు గడుస్తున్నా ధాన్యం సేకరణ ప్రక్రియ మొదలుకాకపోవడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు.

బావుసాయిపేటలో కొనుగోళ్ల కోసం రైతుల ఎదురుచూపులు.. ఆందోళనలో అన్నదాతలు

02

హాజీ పురాలో అక్రమ మొరం తరలింపు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం!

టిప్పర్ల రాకపోకలతో దుమ్ము ధూళి..

ప్రమాదం జరిగితేనే అధికారులకు చలనం వస్తుందా?

మసీదులు, పాఠశాలల సమీపంలో యథేచ్ఛగా మొరం తరలింపు

కోరుట్ల,నవంబర్ 19 ప్రజాజ్యోతి



కోరుట్ల పట్టణంలోని హాజీ పుర ప్రాంతంలో అక్రమంగా మొరం తరలింపు, డంపింగ్ వ్యవహారం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. హాజీ పురలోని ఇమామ్ మసీదు, అబూబకర్ మసీదు, గ్రీన్‌వుడ్ స్కూల్, గ్లోబల్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో టిప్పర్ల ద్వారా మొరం తరలిస్తూ, వివిధ ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- భారీ టిప్పర్ల రాకపోకలతో దుమ్ము ధూళి

ఈ ప్రాంతంలో భారీ టిప్పర్లు రాకపోకలు సాగించడం వల్ల రోడ్లపై పెద్ద ఎత్తున దుమ్ము ధూళి వ్యాపిస్తోంది. దీంతో ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న

మిగతా 3లో...

ఒక వైపు అభివృద్ధికి అడుగులు.. మరో వైపు రాకపోకలకు అడ్డంకులు!

వివేకానంద విగ్రహం వద్ద ఇరుకుదారితో భారీ వాహనాల అవస్థలు

ఎండపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):



గ్రామంలో అభివృద్ధి పనులు జోరందుకున్నా.. ప్రధాన రహదారిపై వాహనదారుల కష్టాలు మాత్రం తీరడం లేదు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద నెలకొన్న ఇరుకైన రహదారి సమస్య భారీ వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారింది. ఈ ప్రాంతంలో రహదారి ఇరుకుగా ఉండటంతో వాహనదారులు తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని స్థానికులు వాపోతున్నారు..

ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ సంఘ రమేష్ చొరవతో డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న ఈ పనులతో గ్రామాభివృద్ధికి బాటలు పడుతున్నా జగిత్యాల వైపు వెళ్లే ప్రధాన రహదారిలో వివేకానంద విగ్రహం సమీపంలో మార్గం

మిగతా 2లో...

కొనుగోలు కేంద్రం ప్రారంభమైనా..

ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు?

కోనరావుపేట, నవంబర్.19(ప్రజాజ్యోతి)

ప్రస్తుత వరి కోతల సీజన్‌లో రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే కేంద్రం ప్రారంభించినప్పటికీ కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేసుకోవాలో తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు వాతావరణ పరిస్థితులు మారితే ధాన్యం తడిసిపోయి నాణ్యత దెబ్బతింటుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు భరోసా కల్పిస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడం రైతుల్లో నిరాశకు కారణమవుతోంది. కేంద్రం ప్రారంభించిన వెంటనే ధాన్యం సేకరణ చేపట్టేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వెంటనే కొనుగోళ్ల ప్రారంభించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోరుట్ల బస్టాండ్‌లో విషాదం..

- అసలేం జరిగింది?





వివరాల్లోకి వెళ్తే.. తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కోరుట్ల బస్టాండ్‌లో బొమ్మెన-- కోరుట్ల బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బస్సు కదలడంతో అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడే ఉన్న ఎంఐఎం పార్టీ యూత్ నాయకులు అంబులెన్స్‌కు సమాచారం అందించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.మొదట విద్యార్థినిని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించి గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో విద్యార్థిని తుదిశ్వాస విడిచింది.

- డ్రైవర్ నిర్లక్ష్యంపై అనుమానాలు.. విచారణ జరపాలని డిమాండ్

ఈ ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణమైందా? లేక ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగిందా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు, ముఖ్యంగా విద్యార్థులు బస్సులు ఎక్కే సమయంలో డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రయాణికులు పూర్తిగా బస్సు ఎక్కకముందే బస్సును కదిలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

- ఆర్టీసీ అధికారులు స్పందించాలి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


ఈ ఘటనపై ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. బస్టాండ్‌లోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి ప్రమాదం ఎలా జరిగిందో నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణలో తేలితే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇకపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా బస్సులు కదిలించే సమయంలో డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా ఉండేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

ఒక వైపు అభివృద్ధికి అడుగులు.. మరో వైపు రాకపోకలకు అడ్డంకులు!

ఇరుకుగా ఉండటంతో లారీలు, ఇతర భారీ వాహనాల రాకపోకలు కష్టతరంగా మారాయి. ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చినప్పుడు దారి ఇచ్చే పరిస్థితి లేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. విగ్రహం చుట్టూ వాహనాలను మలుపు తిప్పేందుకు తగినంత స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ మార్గం మూడు గ్రామాలకు రాకపోకల ప్రధాన దారి కావడంతో సమస్య ప్రయాణికులకూ ఇబ్బందికరంగా మారుతోంది. గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలోనే రహదారి విస్తరణ, వాహనాల రాకపోకలకు అనువైన మార్గాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వివేకానంద విగ్రహం పట్ల గౌరవాన్ని కాపాడుతూనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. విగ్రహాన్ని కొంత దూరం జరపాలా? లేక మరో అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలా? అనే అంశాలను పరిశీలించి, రహదారిని విస్తరించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సూచిస్తున్నారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం, ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

కరువు మండలాల ప్రకటన

నామమాత్రమేనా?



పది రోజులు గడుస్తున్నా, ఇంతవరకు రుణాల వసూళ్ల నిలిపివేతకు (మారటోరియం) సంబం ధించి ఎలాంటి స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ కాకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. ఫలితంగా, జగిత్యాల జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతా ల్లోనూ బ్యాంకర్లు రైతులపై ఒత్తిడి తెచ్చి అప్పులు, వడ్డీలు వసూలు చేస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

నిబంధనలు లేక బ్యాంకర్ల ఇష్టారాజ్యం...

పంటలు నష్టపోయిన ప్రాంతాల్లో పలు మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం, కరువు మండలాల్లో రైతుల నుంచి రుణాల వసూళ్లపై మారటోరియం అమల్లోకి రావాలి. తీవ్ర కరువు ఉన్న మండలాల్లో రుణాల చెల్లింపునకు ఐదేళ్లు, ఓ మోస్తరు కరువు ఉన్నచోట మూడేళ్లు, తక్కువ కరువు ఉన్న ప్రాంతాల్లో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ప్రభుత్వం 10 రోజుల క్రితం నిర్ణయించింది.

?అయితే, ఈ నిర్ణయాన్ని అమలు చేయాలంటూ బ్యాంకులకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆదేశాలు గానీ, అల్టిమేటం గానీ అందలేదు. ఇదే అదనుగా భావిస్తున్న బ్యాంకు అధికారులు, తమ రికవరీ లక్ష్యాలను పూర్తి చేసుకునేందుకు రైతులకు ఫోన్లు చేసి మరీ బ్యాంకులకు పిలిపిస్తున్నారు.

భవిష్యత్తులో రుణాలు రావంటూ బెదిరింపులు....

"ఇప్పుడు పాత రుణం, వడ్డీ చెల్లించకపోతే మీ ఖాతా ఎన్పీఏ అవుతుంది.. భవిష్యత్తులో మళ్లీ పంట రుణాలు రావు" అంటూ బ్యాంకు సిబ్బంది రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వ ప్రకటనతో తమకు ఊరట లభిస్తుందని ఆశించిన రైతులు, బ్యాంకర్ల వైఖరితో తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం నిజంగానే మారటోరియం ఇచ్చిందా? లేక కేవలం ప్రకటనతోనే సరిపెట్టిందా? అన్నది తెలియక అన్నదాతలు తలలు పట్టుకుంటున్నారు.

జిల్లాలో మూడు కరువు మండలాల ..

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, కొడిమ్యాల మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా గుర్తించింది. ఈ మూడు మండలాల్లోని వేలాది మంది రైతులు ఈ వానాకాలం సీజన్లలో నీరందక తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోవడంతో పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొంది.

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి, నిబంధనల జారీలో జాప్యం చేస్తుండటంతో రైతులు మళ్లీ ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, బ్యాంకుల్లో పాత రుణాలు, వడ్డీలు చెల్లించాల్సిన దుస్థితి దాపురించిందని రైతులు కన్నీటిపర్యంత మవుతున్నారు.?కరువు మండలాల ప్రకటన కేవలం నామమాత్రంగా మిగిలిపోకుండా, ప్రభుత్వం తక్షణమే స్పందించి రుణాల రీషెడ్యూల్ మరియు మారటోరియం అమలుపై బ్యాంకులకు కఠినమైన ఆదేశాలు జారీ చేయాలి. జిల్లా కలెక్టర్ మరియు లీడ్ బ్యాంక్ మేనేజర్ చొరవ తీసుకుని జగిత్యాల అర్బన్, రూరల్, కొడిమ్యాల మండలాల్లో బ్యాంకర్ల రుణ వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

హాజీ పురాలో అక్రమ మొరం తరలింపు..

వారు దుమ్ము కారణంగా శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- పాఠశాలల విద్యార్థుల భద్రత మాటేమిటి?



గ్రీన్‌వుడ్ స్కూల్, గ్లోబల్ స్కూల్ సమీపంలో టిప్పర్ల రాకపోకలు కొనసాగుతుండటంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, రహదారిపై ప్రయాణించే ప్రజలు భారీ వాహనాల మధ్య ప్రమా దాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థులు రాకపోకలు సాగించే సమయంలో భారీ టిప్పర్లను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- మసీదుల పరిసరాల్లోనూ ఇదే పరిస్థితి!

ఇమామ్ మసీదు, అబూబకర్ మసీదు పరిసర ప్రాంతాల్లో కూడా మొరం తరలింపు, డంపింగ్ వ్యవహారం కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రార్థనల కోసం వచ్చే ప్రజలు, పరిసర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు.

- అధికారులు స్పందించేది ఎప్పుడు?

పట్టణంలోని నివాస ప్రాంతాలు, విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాల సమీపంలో భారీ వాహనాల రాకపోకలు, మొరం తరలింపు వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.మైనింగ్ శాఖ,రెవెన్యూ శాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి మొరం తరలింపునకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? రవాణా నిబంధనలు పాటిస్తున్నారా? డంపింగ్‌కు అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

- ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా?

ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడిన తర్వాత అధికారులు స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవడం మంచిదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేసే బదులు ఇప్పుడే అధికారులు స్పందించి ప్రజలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలకు రామాజీపేట విద్యార్థిని ఎంపిక ...

రాయికల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)



రాయికల్ మండలం రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బోదాస్ మౌనిక ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో పాల్గొననుంది. సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న ఈ పోటీల్లో మౌనిక ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని మౌనికను పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, కిరణ్, యశోద, వర్మ, నవ్యతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, యువజనులు, క్రీడాకారులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కోరుట్ల విద్యార్థినికి రజత పతకం

అయేషా మరియం ప్రతిభపై హర్షం వ్యక్తం చేసిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్

కోరుట్ల, నవంబర్ 19 ప్రజాజ్యోతి

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని అయేషా మరియం అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించింది. అండర్-14 బాలికల విభాగంలో 26 కేజీల లోపు బరువు కేటగిరీలో పోటీపడిన అయేషా మరియం ఫైనల్ వరకు చేరుకుని తన ప్రతిభతో సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయిలో పతకం సాధించి కోరుట్ల పట్టణానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







ఈ సందర్భంగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు.పతకం సాధించిన అయేషా మరియంను, ఆమె తండ్రి అతీక్‌ను పాఠశాల ప్రిన్సిపాల్, తైక్వాండో కోచ్ నవనంది రమేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం!

పిసిసి సభ్యులు శైలేందర్ రెడ్డి

ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు

వెల్గటూర్ నవంబర్ 19, ప్రజా జ్యోతి

మండల కేంద్రంలో ,మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీసీసీ కార్యవర్గ సభ్యుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ల తిరుపతి, ఉదయ్ గౌడ్, సందీప్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.



ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌తో యువ క్రీడాకారులకు మంచి అవకాశం.

నీలమణి లోగోను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల, నవంబర్ 19, ప్రజాజ్యోతి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026కు సంబంధించిన నీలమణి లోగోను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా వివిధ క్రీడా విభాగాల్లో పోటీలను డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, క్రీడల పట్ల ఆసక్తిని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునేందుకు యువ క్రీడాకారులకు ఈ క్రీడలు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల అలవడతాయని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



గడిబురుజులపై మాటల యుద్ధం..

బహిరంగ చర్చకు జువ్వాడి సవాల్!

గడిబురుజుల స్థలం, వీఎల్‌టీ వివాదంపై ఎమ్మెల్యేకు జువ్వాడి కృష్ణారావు సవాల్

అవినీతి ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా జువ్వాడి



కోరుట్ల, నవంబర్ 19 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడిబురుజుల స్థలం, వీఎల్‌టీ ఖాళీ స్థలాల పన్ను వివాదంపై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ చర్చకు రావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సవాల్ విసిరారు. గడిబురుజుల స్థలాన్ని వివాదాస్పదం చేస్తూ, కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.గురువారం కోరుట్ల పట్టణంలోని తన స్వగృహం జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ.. పురాతనమైన గడిబురుజుల ప్రాంతాన్ని కాపాడుతామని ఎమ్మెల్యే బహిరంగ ప్రకటనలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ఒకసారి 300 అడుగుల దూరంలో నిర్మాణాలు చేపట్టవచ్చని, మరోసారి 15 అడుగుల దూరంలో నిర్మాణాలు చేపట్టవచ్చని చెబుతూ రోజుకో ప్రకటన చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై తాను మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

- కోరుట్లలో అభివృద్ధి ఎక్కడ?

కోరుట్ల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హయాంలో కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హయాంలో కానీ చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదని జువ్వాడి కృష్ణారావు విమర్శించారు. ఎన్నికల సమయంలో కొండ్రికర్ల వంతెన నిర్మిస్తామని బాండ్ పేపర్‌పై రాసిచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే కొండ్రికర్ల వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, త్వరలోనే పనులు పూర్తవుతాయని వెల్లడించారు.

- అవినీతి ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా!

గడిబురుజుల స్థలం, వీఎల్‌టీ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న ఆరోపణలపై పట్టణంలో ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని జువ్వాడి కృష్ణారావు ప్రకటించారు. చర్చకు సంబంధించిన తేదీ, సమయం, వేదికను ఎమ్మెల్యే సంజయ్‌నే నిర్ణయించాలని కోరారు. పట్టణ ప్రజలు, అధికారులు అందరి సమక్షంలో చర్చ జరగాలని అన్నారు.తమపై వచ్చిన అవినీతి ఆరోపణల్లో ఏ ఒక్కటైనా నిరూపిస్తే తాము శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇతరులపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు.

- వీఎల్‌టీ వివాదంపై బహిరంగ చర్చకు రావాలి

వీఎల్‌టీ విషయంలో కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం మానుకొని, ప్రజల సమక్షంలో వాస్తవాలను వెల్లడించేందుకు ఎమ్మెల్యే సంజయ్ బహిరంగ చర్చకు రావాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. గడిబురుజుల స్థలం విషయంలో ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పుప్పాల ప్రభాకర్, సత్యనారాయణ, పెరుమాళ్ల సత్యనారాయణ, సంఘు లింగం నజీర్, చిట్యాల లక్ష్మీనారాయణ, ఆర్. భూమయ్య, రిజ్వాన్, రియాజ్, ఎతిరాజ్యం నరసయ్య, మరిపెద్ది జనార్ధన్, నయీమ్, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

గొల్లపల్లి నవంబర్ 19 ప్రజాజ్యోతి

గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపెల్లి గంగన్న మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు. పేదల సంక్షేమం దేశ ఐక్యత అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భీమసంతోష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిర్ర దిలీప్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జెల్ల అనిల్ కుమార్ యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు శ్రీలత గంగాచారి గంగారం పావని దస్తగిరి పోషవ్వ తిరుపతి మ్యాకల స్వామి జమలాకర్ ఈర్నాల విజేయ రాజేశ్వర్ మెడిపెల్లి రాంరెడ్డి కాసారపు భవాని అరవింద్ గౌడ్ వసంత లక్ష్మణ్ ఆకుల సుమన్ గౌడ్, మాజీ సర్పంచులు పురంశెట్టి వెంకటేశం చిర్రా గంగాధర్ రెవెల్లి సత్యనారాయణ గౌడ్ టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ళ మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



రాయికల్‌లో ఘనంగా "ద మ్యాన్ టీ మ్యాన్ హోటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి...

రాయికల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)

రాయికల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ద మ్యాన్ టీ మ్యాన్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి హోటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం రవి అతిథులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, "ద మయ్యాన్ జీ మ్యాన్ " హోటల్ వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెంది, వినియోగదారుల ఆదరణ పొందుతూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.





ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా మొగిలిపేట ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

మల్లాపూర్, నవంబర్ 19, ప్రజాజ్యోతి

మండలంలోని మొగిలిపేట గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామస్థులు నిర్ణయించారు. గురువారం స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా పారిశుధ్యం, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రఘుపరన్ గ్రామస్థులకు మరుగుదొడ్ల వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత, చెత్త వేరు చేయడం, పర్యావరణ పరిరక్షణపై వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు వాడాలని సూచించారు. గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామస్థులు తీర్మానించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎస్‌బీఎం కన్సల్టెంట్ హారిణి, సర్పంచ్ గోల్కొండ కళా రమేష్, ఉపసర్పంచ్ దండవేని రాజేందర్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



దేశ ఐక్యత కోసం ప్రాణత్యాగం చేసిన మహానేత ఇందిరా గాంధీ

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు- ఇందిరమ్మ పాలన దేశ చరిత్రలో చిరస్మరణీయం

- బ్యాంకుల జాతీయీకరణ, పేదల సంక్షేమానికి ఎన్నో సంస్కరణలు

కోరుట్ల,నవంబర్ 19 ప్రజాజ్యోతి



దేశ ఐక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప నాయకురాలు, దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కొనియాడారు.

ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశం లో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించిన ఉగ్రవాద శక్తులకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి, చివరకు ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు.

- ఇందిరమ్మ పాలనలో చారిత్రాత్మక సంస్కరణలు

ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, 20 సూత్రాల కార్యక్రమం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్లు, భూములు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు. అంతేకాకుండా 1974లో పోఖ్రాన్‌లో తొలి అణు పరీక్ష నిర్వహించి భారతదేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పిన ధైర్యవంతురాలని కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, జాతీయ సమగ్రత కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, ప్రభాకర్, ఎంబేరి సత్య నారాయణ, పెరుమాండ్ల సత్యనారాయణ, సంఘు లింగం, నజీర్, చిట్యాల లక్ష్మీనారాయణ, ఆర్.భూమయ్య, రిజ్వాన్, రియాజ్, ఎతిరాజ్యం నరసయ్య, మరిపెల్లి జనార్ధన్, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఇందిరమ్మ బీమా నమోదు !

అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి,,,

ఎంపీడీఓ కృపాకర్

ఎండపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):



అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భరోసా కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు ప్రక్రి యకు ఎండపల్లి మండలం లో శుక్రవారం శ్రీకారం చుట్ట నున్నారు. నవంబర్ 20 నుంచి అర్హులైన లబ్ధిదారుల వివరాల ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ, ధ్రువీకరణ ప్రక్రియ దశల వారీగా చేపట్టనున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి దశ గా మండలంలోని కొండాపూర్, సూరారం, రాజరాంపల్లి, షానబండ గ్రామ పంచాయతీల్లో ఈ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రత్యేకంగా అధికారులు, సిబ్బందిని నియమించినట్లు ఎంపీడీవో డి. కృపాకర్ తెలిపారు ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు, అర్హులైన లబ్ధిదారులు తమ వివరాల నమోదు కోసం సంబంధిత గ్రామ పంచాయతీల్లో నియమించిన సిబ్బందిని సంప్రదించాలని , ప్రభుత్వ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

రాయికల్ లో 166 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులు...

36 మందికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ .





రాయికల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)

రాయికల్ పట్టణంలోని గుడికోట కమ్యూనిటీ హాల్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ల ఉత్తర్వు పత్రాలను 166 మంది లబ్ధిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అదే విధంగా రాయికల్ పట్టణానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు గుడికోట కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కమిషనర్ మనోహర్ గౌడ్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాసం రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ, మండల నాయకులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైతాపూర్ గ్రామంలో 108 మందికి ఉచిత షుగర్, బీపీ పరీక్షలు

రాయికల్,, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మైతాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత మధుమేహం, బీపీ వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 108 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించగా, 12 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, గ్రామీణ వైద్యులు సమీర్, పాలడుగు లింగారెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ గంప ఆనంద్ ప్రజలకు ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా షుగర్, బీపీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ట్రెజరర్ మురళి గౌడ్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ సంకోజి అశోక్, సామర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

భీమారం మండలంలోని నాలుగు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి.. రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు

భీమారం, నవంబర్ 19,ప్రజాజ్యోతి:

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని నాయకులు పేర్కొన్నారు. భీమారం మండలంలోని భీమారం, రాగోజిపేట, వెంకట్రావుపేట, కాచారం గ్రామాల్లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఫ్యాక్స్ చైర్మన్ ఉరుమట్ల లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నీరటి మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోళ్లలో జాప్యం లేకుండా, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, అవినీతి, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చెక్కపెల్లి స్వాతి-సంజీవ్, అజిత్ రావు, కానుగంటి శ్రీనివాస్, చిట్యాల సురేష్, ఉపసర్పంచులు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట నవంబర్ 19(ప్రజాజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ లో గురువారం రోజు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యాబోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట్ల శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, స్వాతి, రేణుక, శాంత, పద్మ, రేణుక, సునీత, ఉషలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు



ఇసుక, గ్రావెల్ బ్లాకుల ఈ-వేలానికి చర్యలు చేపట్టాలి.

ఖనిజ వనరుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి -- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల, నవంబర్ 19, ప్రజాజ్యోతి.



జగిత్యాల జిల్లాలో ఇసుక, గ్రావెల్ (మొరం) బ్లాకుల ఈ-వేలం నిర్వహణకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఖనిజ వనరుల గుర్తింపు, ఈ-వేలం నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 72 ప్రకారం ఖనిజాల వేలం ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఎండపల్లి మండలం సూరారం, గోదావరిపేట గ్రామాల శివారులోని సర్వే నంబర్లు 41, 290, 296 పరిధిలో ఒక్కొక్కటి రెండు హెక్టార్ల విస్తీర్ణంలో మొత్తం ఆరు గ్రావెల్ బ్లాకులను గుర్తించినట్లు తెలిపారుగుర్తించిన బ్లాకులకు నిరభ్యంతర ధ్రువపత్రం (ఎన్ఓసీ) జారీకి కమిటీ ఆమోదం తెలిపినందున, తదుపరి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పర్యావరణ, అటవీ, రెవెన్యూ, నీటిపారుదల తదితర శాఖల అనుమతులు, అంశాలను సమగ్రంగా పరిశీలించి, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిబంధనల ప్రకారం ఈ-వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా మైనింగ్ అధికారి, నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బానిసత్వాన్ని ఎదిరించిన వీరుడు..

పోరాట పటిమకు నిలువెత్తు నిదర్శనం టిప్పు సుల్తాన్

ధైర్యం, దేశభక్తి, ఆత్మగౌరవానికి ప్రతీక టిప్పు సుల్తాన్

బ్రిటిష్ పాలకులపై పోరాడిన వీరయోధుడు టిప్పు సుల్తాన్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు, అజార్ భాయ్ ప్రత్యేక సందేశం

కోరుట్ల,నవంబర్ 19 ప్రజాజ్యోతి

భారతదేశ చరిత్రలో ధైర్యసాహసాలకు, పోరాట పటిమకు, దేశభక్తికి ప్రత్యేక గుర్తింపు పొందిన వీరయోధుడు టిప్పు సుల్తాన్ అని తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు, కోరుట్ల నియోజకవర్గ నాయకుడు అజార్ భాయ్ అన్నారు. టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ప్రత్యేక సందేశాన్ని వెల్లడించారు.

టిప్పు సుల్తాన్ అంటే కేవలం ఒక రాజు పేరు మాత్రమే కాదని, విదేశీ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి తన రాజ్య స్వాతంత్ర్యం, ఆత్మగౌరవం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ధైర్యానికి ప్రతీక అని అజార్ భాయ్ పేర్కొన్నారు. మైసూరు రాజ్యాన్ని పాలించిన టిప్పు సుల్తాన్ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విస్తరణను తీవ్రంగా ప్రతిఘటించి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.

- దేశ గౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు

1799లో జరిగిన నాలుగో ఆంగ్లో-మైసూరు యుద్ధంలో శ్రీరంగపట్నం కోట వద్ద యుద్ధం చేస్తూ టిప్పు సుల్తాన్ వీరమరణం



పొందారని అజార్ భాయ్ తెలిపారు. ఓటమిని అంగీకరించి తలవంచడం కంటే పోరాడుతూ ప్రాణాలు విడవడానికే ప్రాధాన్యత ఇచ్చిన ఆయన ధైర్యం చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.

- పాలనలోనూ ప్రత్యేక ముద్ర

టిప్పు సుల్తాన్ యుద్ధరంగంలోనే కాకుండా పరిపాలనలోనూ తనదైన ముద్ర వేశారని అజార్ భాయ్ పేర్కొన్నారు. వ్యవసాయం, వాణిజ్యం, నీటిపారుదల, సైనిక వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని, సైనిక సాంకేతికతలో రాకెట్ ఆయుధాల వినియోగానికి కూడా ప్రోత్సాహం అందించారని వివరించారు.

- మత సామరస్యం, ఐక్యత సమాజానికి అవసరం

భారతదేశం అనేక మతాలు, భాషలు, సంస్కృతులు కలిసిన గొప్ప దేశమని, ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం కొనసాగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అజార్ భాయ్ అన్నారు. చరిత్రలోని వ్యక్తులను వారి కాలం, పరిస్థితులు, పాలనలోని వివిధ కోణాలను దృష్టిలో ఉంచుకొని అర్థం చేసుకోవాలని సూచించారు.

నేటి యువత చరిత్రను తెలుసుకోవడంతో పాటు ధైర్యం, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో మత విద్వేషాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.

- చరిత్రను తెలుసుకుందాం.. ఐక్యతను కాపాడుకుందాం

టిప్పు సుల్తాన్ జయంతి అనేది ఒక చారిత్రక వీరుడిని స్మరించుకోవడమే కాకుండా, ఆయన జీవితంలోని ధైర్యసాహసాలు, పోరాట పటిమ, పట్టుదల వంటి విలువలను గుర్తుచేసుకునే సందర్భమని అజార్ భాయ్ పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, మానవత్వం పెంపొందించేందుకు ఇలాంటి చారిత్రక వ్యక్తుల జీవిత చరిత్రలు ఉపయోగపడతాయని తెలిపారు.టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ఆ మహనీయ వీరయోధుడికి ఘన నివాళులు అర్పిస్తూ, ప్రజలందరికీ ఐక్యత, సోదరభావం, శాంతి సందేశాన్ని అందిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు అజార్ భాయ్ తెలిపారు.

ఇందిరాగాంధీకి జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 19(ప్రజాజ్యోతి)



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర దేవరాజు మాట్లాడుతూ.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేశారని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివని, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' కరపత్రాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు.సిద్దిపేటలో నిర్వహిస్తున్న సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాసరెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి గడ్డం నరసయ్య బాలరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చఆడెపు చంద్రకళ కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం బొద్దుల శ్రీనివాస్ లింగంపల్లి గంగరాజు వెంగళ లక్ష్మీ నరసయ్య పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొప్ప దేవయ్య ప్రధాన కార్యదర్శి నీలి రవీందర్ మాజీ పట్టణ అధ్యక్షులు పత్తిపాక లక్ష్మీరాజు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె రియాజు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలే ప్రభుత్వ ప్రాధాన్యం

ఒడ్డాడ్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కు, చేయూత పింఛన్ పత్రం అందజేత

భీమారం, నవంబర్ 19ప్రజాజ్యోతి:

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి మల్లేశం ఆధ్వర్యంలో ఒడ్డాడ్ గ్రామంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేశారు. దార్ల సుందరమ్మకు రూ.39,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును, రిక్కల పుష్పకు చేయూత పింఛన్ మంజూరు ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు సూర మహేష్, మార్కెట్ కమిటీ సభ్యుడు సురకంటి రాజారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ దువ్వస గంగాధర్, ఆవ సాగర్, జగిడి రాజిరెడ్డి, పంబల శంకర్, పుట్ట రాజేందర్, ఏనుగుల మల్లేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ లో సిఎంఆర్ చెక్కుల పంపిణీ....

ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో గురువారం రోజు గ్రామ ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ ఆధ్వర్యంలో 12 మంది కి సీఎంఆర్ చెట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో దండు శ్రీనివాస్ కొండ శ్రీనివాస్ గోపాల్ బొంబోతుల అంజయ్య బాబు మల్లేష్ లింగమూర్తి రామచంద్రారెడ్డి బిక్షపతి అంజయ్య వీరమ్మ రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



రామాయణం సినిమా వీక్షించిన ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, నవంబర్ 19: (ప్రజా జ్యోతి)

విద్యార్థులకు పుస్తక పాఠాలతోపాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ ఇతిహాసాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ అన్నారు.
ఈ సందర్భంగా గురువారం సుల్తానాబాద్‌లోని శ్రీరామ థియేటర్‌లో ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు రామాయణం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. రామాయణం ద్వారా శ్రీరాముడి ఆదర్శ జీవితం, ధర్మబద్ధమైన నడవడిక, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సోదర ప్రేమ, సత్యనిష్ఠ, క్రమశిక్షణ వంటి గొప్ప జీవన విలువలను విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పురాణ ఇతిహాసాలను పరిచయం చేయడం ద్వారా చిన్నారుల్లో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యతోపాటు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నైతికత, సామాజిక బాధ్యతను పెంపొందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి

సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు మంద వంశీకృష్ణ

ఇల్లంతకుంటనవంబర్ 19(ప్రజాజ్యోతి)



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సమాచార హక్కు వికాస సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద వంశీకృష్ణ గురువారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు
ఈ సందర్భంగా మాట్లాడుతూ, కుటుంబంలో సంపాదించే వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకురావడం హర్షణీయమన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలో 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల సంపాదకుడి పేరిట రూ. 5 లక్షల జీవిత బీమా ఉచితంగా అందించడం పేద ప్రజలకు పెద్ద భరోసా అని మంద వంశీకృష్ణ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో పేలిన టీవీ.. తప్పిన పెను ప్రమాదం

వేములవాడ,నవంబర్,19:ప్రజాజ్యోతి.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గొంటి రాజయ్య ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బుధవారం రాత్రి టీవీ పేలిపోయింది. పెద్ద శబ్దంతో టీవీ పేలడంతో అది ముక్కలైంది. దీంతో ఇంట్లో ఉన్న సామగ్రికి మంటలు అంటుకున్నాయి. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు.



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:

ఏఎంసీ మాజీ చైర్మన్ భీమా సంతోష్

గొల్లపల్లి నవంబర్ 19 ప్రజాజ్యోతి

గొల్లపల్లి మండలంలోని రంగాధమునిపల్లి లక్ష్మిపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం రోజు ఏఎంసీ మాజీ చైర్మన్ భీమా సంతోష్ మంత్రి వేణు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని రైతులకు సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు ధాన్యం విక్రయించే సమయంలో రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్స్ రైతులు పాల్గొన్నారు



ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విద్యార్థినులు

ముస్తాబాద్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా నిర్వహిస్తూ బోధనలో తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడం పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మ సుల్తానా, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, రాజన్న, నాగేశ్వర్లు, శంకరయ్య, జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.



బొప్పాపూర్ పాఠశాలలో బాలల దినోత్సవం....

ఎల్లారెడ్డిపేట నవంబర్ 19(ప్రజాజ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ పాఠశాలలో గురువారం రోజు బాలల దినోత్సవం జరిగింది పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులు ఆసక్తికరంగా డీఈఓ ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు పీఈటి పాత్రల ద్వారా పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులు ఆకర్షణ ఇచ్చింది ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఉపాధ్యాయ ఉపాధ్యాయ బృందం నిర్వహించింది



కోతుల దాడిలో రైతుకు గాయాలు...

. ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాతూరి బాల్ రెడ్డి అనే రైతు ఇంటి ముందు నిలబడగా కోతి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో కోతుల బెడదతో ప్రజలు, విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు

ఇందిరమ్మ ఆశయాలే ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తి

-పేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ,నవంబర్,19:ప్రజాజ్యోతి.

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ..
రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీది చెరగని ముద్ర అని, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. 1984లో ఉగ్రవాదుల కాల్పుల్లో ఆమె ప్రాణాలు కోల్పోయి 42 సంవత్సరాలు కావస్తున్న ప్పటికీ, ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాహిత నిర్ణయాలు నేటికీ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు..
గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరా గాంధీ.. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, పేదలకు భూముల పంపిణీ, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు.
ఇందిరమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన పేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని వివరించారు.
ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలోని కోటి ఐదు లక్షలకు పైగా కుటుంబాలకు భరోసా కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని, మహిళల ఆత్మగౌరవం, సాధికారతకు ప్రతీకగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, మహిళలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
ఇందిరా గాంధీ జీవిత చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె చూపిన ప్రజాసేవా మార్గంలో నడుస్తూ సామాజిక రుగ్మతలు, దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల ప్రజలకు అండగా నిలబడటమే ఆమెకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు.
గరీబోళ్ల ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల సంక్షేమానికి చిరునామా ఇందిరమ్మ రాజ్యమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):



చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలో రు.12 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సత్యం గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు.చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను (ప్రీ-స్కూల్) అందించడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ నూతన భవనం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం భారతదేశ మొదటి మహిళ ప్రధాని, ఉక్కు మహిళ, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 109 వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సరిత, వైస్ చైర్ పర్సన్ మానస, భూపాలపట్నం సర్పంచ్ సంజీవ్, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ ఎన్నం మనోహర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం,ఉప సర్పంచ్ మునిగాల నరేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. విద్యపై దృష్టి సారించాలి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

తెలంగాణ మోడల్ స్కూల్ ముస్తాబాద్‌లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

ముస్తాబాద్, నవంబర్ 18:(ప్రజా జ్యోతి):



విద్యార్థులు చిన్న వయస్సు నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో డాన్ యూనిట్ సభ్యులు ముస్తాబాద్ మండల్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ, ఎన్‌డీపీఎస్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్యానెల్ న్యాయవాది కడగండ్ల తిరుపతి మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తు ప్రమాదంలో పడతాయని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయం, కలిగి ఉండటం వంటి నేరాలకు సంబంధించి 1985 నాటి ఎన్‌డీపీఎస్ చట్టంలో కఠినమైన నిబంధనలు ఉన్నాయని, చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవని వివరించారు.విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ ప్రతిభను చాటుకోవాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి, అధ్యాపక బృందం, సీనియర్ న్యాయవాది కడగండ్ల తిరుపతి, పారాలీగల్ వాలంటీర్లు కూర సంతోష్, రాజ్‌వీర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గుండారంలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థిబిఉపాధ్యాయులు వివిధ తరగతులకు, వివిధ సబ్జెక్టులు బోధించారు. తమ ఒకరోజు ఉపాధ్యాయుడిగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉన్నామంటూ, తమ ఆనందాన్ని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణాది శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. తరువాత విద్యార్థులు ఆట, పాటలతో ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుతారి పద్మ, విద్యా వాలంటీర్లు శ్రావణి, జ్యోతి పాల్గొన్నారు.



110 మందికి ఉచితంగా ప్రమాద బీమా చేయించిన సర్పంచ్ చిగురు నరేష్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు..

బంధనకల్ సర్పంచ్ ఔదార్యంపై గ్రామస్తుల హర్షం

ముస్తాబాద్: నవంబర్ 19(ప్రజా జ్యోతి):



ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ బంధనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద గ్రామానికి చెందిన 110 మందికి తన సొంత ఖర్చులతో ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. ఒక్కొక్కరికి సంవత్స రానికి కేవలం రూ.20 చొప్పున ప్రీమియం చెల్లించి బీమా చేయించడం విశేషం.గ్రామ ప్రజల భద్రత, ఆర్థిక భరోసాను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, ప్రజల సంక్షేమం కోసం తన సొంత డబ్బును వెచ్చించడం అభినందనీయమని కొనియాడుతున్నారు.అలాగే ప్రమాద బీమా పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంకా బీమా చేయించుకోని వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బీమా కోసం తనను సంప్రదించాలని సర్పంచ్ చిగురు నరేష్ కోరారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, గ్రామ ప్రజల సంక్షేమం కోసం సేవాభావంతో ముందుకు సాగుతున్న సర్పంచ్ చిగురు నరేష్‌ను పలువురు అభినందిస్తున్నారు.

మంథని ఫోటోగ్రాఫర్ కు అంతర్జాతీయ గుర్తింపు

మంథని, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):

మంథని పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, రవి వర్మ ఫోటో స్టూడియో యజమాని తూర్పాటి సత్యనారాయణకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఫ్రాన్స్, ఇటలీ, మొనాకో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక రామోగే ఫోటో కాంటెస్ట్ 2026 ది మ్యాన్ అండ్ ది సీ పోటీలో ఆయన తీసిన బోండా మహిళ తాగుతోంది అనే ఫోటోకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి వేలాది మంది ఫోటోగ్రాఫర్లు పంపిన ఫోటోలలో సత్యనారాయణ ఫోటో అంతర్జాతీయ జ్యూరీని ఆకట్టుకుంది. సముద్రంతో మనిషికి ఉన్న అనుబంధాన్ని, గిరిజన మహిళ జీవన విధానాన్ని ఆయన తన కెమెరాలో అద్భుతంగా బంధించారని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ అవార్డు ప్రధానోత్సవం డిసెంబర్ 4, 2026న మొనాకోలోని ప్రపంచ ప్రసిద్ధ ఓషనోగ్రాఫిక్ మ్యూజియంలో జరగనుంది. ఈ వేడుకలో అంతర్జాతీయ జ్యూరీ సభ్యులు పాల్గొని విజేతలను సత్కరించనున్నారు. అనంతరం కాక్టెయిల్ పార్టీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తూర్పాటి సత్యనారాయణ మాట్లాడుతూ మంథని లాంటి చిన్న పట్టణం నుంచి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తెలంగాణ ఫోటోగ్రాఫర్లందరికీ గర్వకారణమని అన్నారు. మంథని పట్టణ ప్రజలు, ఫోటోగ్రాఫర్లు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.

ముత్తారంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ముత్తారం నవంబర్ 19 (ప్రజా జ్యోతి)

ముత్తారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారుదేశంలో ఆహార కొరతను తీర్చి, రైతులకు అధిక దిగుబడి వచ్చేలా హరిత విప్లవానికి బలమైన పునాది వేశారు. పేదలకు బ్యాంకు రుణాలు అందేలా 14 ప్రధాన బ్యాంకులను జాతీయం చేశారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 20 సూత్రాల కార్యక్రమం అమలు చేసి, పేదలకు ఇళ్లు, భూమి, ఉపాధి కల్పించారు. మహిళలకు విద్య, ఉద్యోగాల్లో ప్రోత్సాహం అందించి, సమాజంలో ముందుకు తీసుకొచ్చారు. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో కీలక నిర్ణయం తీసుకుని దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపారు. ఇందిరా గాంధీ చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్శెని గుచ్చం రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అంబటి చంద్రమౌళి గ్రామ శాఖ అధ్యక్షుడు కోలా విజయ్ వార్డు సభ్యులు మేదరి శేఖర్ కుక్కల చంద్రమౌళి కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపల్లి సురేందర్ నాయకులు కృష్ణ డాక్టర్ కె.వి చారి తాటిపాముల శంకర్ మల్యాల శంకర్ లక్కం రాజు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బంధనకల్ విద్యార్థిని ఎంపిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా హృతిక ప్రియదర్శిని

ముస్తాబాద్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-17 బాలికల కబడ్డీ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విజయం సాధించింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముస్తాబాద్ మండలం బంధనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బుచ్చెల్లి హృతిక ప్రియదర్శిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. అంతేకాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం విశేషం.తన ప్రతిభ, పట్టుదల, క్రీడాస్ఫూర్తితో పాటు నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన హృతిక ప్రియదర్శినిని గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినిపై గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన.దినోత్సవం

ఇల్లంతకుంట నవంబర్ 19(ప్రజాజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి అధ్యక్షతన పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించరు . కార్యక్రమంలొ ప్రధానోపాధ్యాయులుగా సుదీక్ష ,డీఈవోగా విష్ణువర్ధన్ పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీను ఆనంద్ దావిద్ సురేష్ శ్రావణ్ సంజీవ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





కోనరావుపేటలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కోనరావుపేట,నవంబర్.19(ప్రజాజ్యోతి)

కోనరావుపేట మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని, ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ఆమె చూపిన ధైర్యసాహసాలు, పాలనా దక్షత భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, బ్యాంకుల జాతీయీకరణ, వ్యవసాయ రంగ అభివృద్ధి వంటి కీలక నిర్ణయాలతో దేశ ప్రగతికి ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ బొమ్మెన భాస్కర్ రావు,మండల అధ్యక్షులు మానుక సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా,ఉపాధ్యక్షులు రాస రవీందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్,సర్పంచ్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గొల్లపల్లిలో వెన్నెల గ్రామాఖ్య సంఘం భవనం ప్రారంభోత్సవం

తిమ్మాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :-

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో వెన్నెల గ్రామాఖ్య సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లెత్తుల స్వరూప తిరుపతి,తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో డి. శ్రీనివాస్,పంచాయతీరాజ్ ఏఈ స్నేహ జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిల్ కుమార్ మామిడి, ఉప సర్పంచ్ నీలం కళావతి, విద్యాసాగర్ రెడ్డి,వార్డు సభ్యులు మారం శివాని,కర్ర మణికంఠ, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల మధు యాదవ్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పింగిలి కృష్ణారెడ్డి, వెన్నం సుధాకర్, సుధాకర్ రెడ్డి, కొమ్మెర సుధాకర్ రెడ్డి, కర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా గాంధీ సేవలు, ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

సర్పంచ్ నరేష్ నాయక్

కోనరావుపేట,నవంబర్.19(ప్రజాజ్యోతి)

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని భూక్యారెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్ అన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొనరావుపేట మండలం భూక్యారెడ్డి తండాలో ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ నరేష్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను, దేశ ఐక్యత కోసం ఆమె చూపిన నిబద్ధతను స్మరించుకున్నారు. ప్రజల సంక్షేమం, దేశ ప్రగతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని, ఈ పథకం ద్వారా కూలీలకు పని కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, వారి శ్రమతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవ, గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాటే రాజుతో పాటు ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



రూ. 20 లక్షలతో ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులకు శ్రీకారం

మంథని, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):

మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులను రూ. 20 లక్షల వ్యయంతో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపల్ పరిధిలో దేవాలయాల అభివృద్ధి, సుందరీకరణతో పాటు పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎరుకల గూడెం ప్రజలు చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల గూడెం ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

తిమ్మాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి):-

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి కాంగ్రెస్ నాయకురాలు స్వర్గీయ ఇందిర గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి పాక్స్ వైస్ చేర్మెన్ రావుల కృష్ణ గౌడ్ ముఖ్య అతితిగా గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కిరణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, బీసీ సెల్, ఎస్సి సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిర గాంధీకి ఘనంగా నివాళులు అర్పించి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

వేములవాడ,నవంబర్,19:ప్రజాజ్యోతి.



ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సరిపడా తేమ శాతం వచ్చిన తర్వాతే తూకం వేయాలని సూచించారు. సేకరించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పరిశీలనలో తహసీల్దార్ భూపతి, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కరీంనగర్ రూరల్,నవంబర్ 19,(ప్రజాజ్యోతి):

గురువారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని గోపాల్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 4వ డివిజన్ అధ్యక్షుడు గాదె శివరాం మాట్లాడుతూ దేశ ఐక్యత,సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆమె ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళి,హరీష్,అడిగొప్పుల శ్రీనివాస్, క్రాంతి, లచ్చయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్ట్

కరీంనగర్ క్రైం, నవంబర్ 19, (ప్రజాజ్యోతి):

మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ భార్యను వేధింపులకు గురిచేస్తూ భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తను కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇరుకుల్ల గ్రామానికి చెందిన శ్రావంతి ఈ నెల 9న భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న భర్త కొత్తూరి సంపత్‌ను గురువారం బొమ్మకల్ ఫ్లైఓవర్ సమీపంలో అరెస్ట్ చేశారు.పోలీసుల విచారణలో సంపత్‌కు నిజామాబాద్ జిల్లా సిరికొండకు చెందిన మహిళతో రెండేళ్లుగా వివాహేతర సంబంధం ఉన్నట్లు వెల్లడైంది.మరో మహిళతో వీడియో కాల్స్, చాటింగ్స్ విషయమై భార్య నిలదీయగా ఆమెను దుర్భాషలాడి వేధించినట్లు పోలీసులు తెలిపారు.భార్య ఆత్మహత్య అనంతరం తన ఫోన్‌లోని చాటింగ్స్,మెసేజ్‌లను తొలగించినట్లు గుర్తించారు.నిందితుడి మొబైల్ ఫోన్,ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.



ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా భరోసా

-శుక్రవారం నుండి జిల్లావ్యాప్తంగా ఇంటింటి సర్వే-కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం

కరీంనగర్ టౌన్ నవంబర్ 19(ప్రజా జ్యోతి)

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసింది. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను దేశించారు. సర్వేలో జిల్లాలోని ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పథకం అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, కుటుంబాల వివరాల సేకరణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు.



జిల్లాలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచే ఇంటింటి సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామానికి ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి, జీపీ ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సభ్యులుగా ఉండే ఈ బృందాలు ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ వివరాలను సేకరించాలన్నారు. కుటుంబ యజమాని, నామినీతో పాటు కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో వివరాల సేకరణ అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది బాధ్య తాయుతంగా విధులు నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, ఎంపీవోలు గ్రామాల వారీగా సర్వే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ సర్వే పురోగతిని సమీక్షిస్తూ, నిర్ణీత గడువులోగా వివరాల సేకరణ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి

ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

ముస్తాబాద్, నవంబర్ 19:(ప్రజా జ్యోతి):



ఈ నెల 29 ఆదివారం రోజున కరీంనగర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగన్న, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొని సభ ఏర్పాట్లు, జనసమీకరణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలకమైన రోజని, ఈ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభకు భారీగా తరలివెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్, మాజీ ఎంపీపీ శరత్ రావు, మాజీ రైతుబంధు అధ్యక్షుడు గోపాల్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు, మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు రేణుక, పట్టణ పార్టీ అధ్యక్షుడు యెడండి నరసింహారెడ్డి, కొమ్ము బాలయ్య, సర్పంచ్ పాషా తదితర పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీ తంగళ్లపల్లి విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందన

తంగళ్ళపల్లి నవంబర్ : 19 (ప్రజా జ్యోతి)



జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌కు జిల్లాలోని ఇద్దరు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు.ఈ ఏడాది జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌లో దేశవ్యాప్తంగా 12,440కు పైగా పాఠశాలల నుంచి మొత్తం 2,09,280 మంది విద్యార్థులు హాజరుకాగా, జాతీయ స్థాయి ఫైనల్ పోటీలకు దేశవ్యాప్తంగా 145 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు మాత్రమే అర్హత సాధించారు.రాష్ట్రం నుంచి మొత్తం ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయి ఫైనల్‌కు ఎంపిక కాగా, వారిలో ఇద్దరు విద్యార్థినులు తంగళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన అలూరి స్మిత -- 9వ తరగతి, తోంటి రితీష -- 10వ తరగతి విద్యార్థులు ఒలింపియాడ్‌లో నిర్వహించిన మూడు దశల పోటీలను విజయవంతంగా అధిగమించి జాతీయ స్థాయి ఫైనల్‌కు అర్హత సాధించగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు న్యూఢిల్లీలో పాల్గొననున్న కేజీబీవీ తంగళ్లపల్లి విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.